# ఆదాయ వనరులపై స్థానిక సంస్థలు దృష్టి

ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



ప్రజాపక్షం/ నిజామాబాద్ : స్థానికంగా అందుబాటులోని అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశముంటుందన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఉత్తర తెలంగాణ స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని, సభ్యుడు ఎస్.సుధీర్‌రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరుపై చైర్మన్‌కు వివరించారు. నగరపాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన ద్వారా వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ గ్రామ సవరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. ఆర్థిక, అసమానతలు సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి మానవ సంపద వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు ప్రభుత్వానికి కమీషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమీషన్ సూచనలు చేస్తుందన్నారు. నిధుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సదస్సులో నగర మేయర్ ఉమారాణి, ఉత్తర తెలంగాణ జిల్లాల అదనపు కలెక్టర్లు దిలీప్‌కుమార్, అశ్విని తానాజీ వాకడే, రాజాగౌడ్, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ సాయగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్లు, కమీషనర్లు, డీఎల్‌పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.




## కృషి ఉంటే విజయాలు సాధ్యం

కలెక్టర్ రాజర్షి షా



ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన లక్ష్యం, కృషి ఉంటే విజయాలు సాధించడం కష్టమేమీ కాదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు, మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో జైనథ్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని యాళ్ల సాయి స్మృతిని ఆయన శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలమడం గర్వకారణమని పేర్కొన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని, ఇతర విద్యార్థులు కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.విద్యాశాఖ అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ



ప్రజాపక్షం / జన్నారం: మండలంలోని పోనకల్ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వడల రాములు మంగళవారం సందర్శించారు. కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, తూకం విధానాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోర్రిగూడలోని శ్రీ రాఘవేంద్ర రైస్ మిల్లును సందర్శించి ధాన్యం నిల్వ, ప్రాసెసింగ్ విధానం, నాణ్యత ప్రమాణాలను సమీక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బక్కయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ, ఎపిఒ లలిత, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంటతో అధిక లాభాలు

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ప్రజాపక్షం / భైంసా : రైతులు ఆయిల్ ఫాం పంటను వేసి అధిక లాభాలు సాధించాలని ఎంమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచించారు. మంగళవారం భైంసాలోని శ్రీ బంకెట్ హాల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహింహిచినన రైతువారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫాం పంట వేయాలని రైతులనుఎ ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీని సద్వినియోగం చేసుకొని పంట వేయాల్సిందిగా సూచించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 4200 ఎకరాల్లో రైతులు పంటను వేయడం జరిగిందన్నారు. పంట వేసినప్పటినుండి మూడు సంవత్సరాలనుండి అంతర పంటలు వేసుకోవచ్చాన్నారు. 20 వేల ఎకరాల వరకు పంట వేస్తే భవిష్యత్తులో మన ప్రాంతం లో ఆయిల్ ఫాం ఇండస్ట్రీ వచ్చే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకంలో రైతుల కోసం ఎన్నో స్కీంలు ఉన్నాయని వాటిని వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పంట మార్పిడితో రైతులు లాభాల బాట పడతారని ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని రసాయనిక ఎరువులు, క్రి మి సంహారక మందులు వాడితే ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదకరమన్నారు. అనంతరం కార్యక్రమంలో ఉత్తమ రైతులను సన్మానించారు. మున్సిపల్ చైర్మెన్ తూమెల్ల దత్తాద్రి , వ్యవసాయ శాఖ జబూయింట్ డైరెక్టర్ బాలు నాయక్, డిఏ.లు వీణ శ్రీనివాస్ , రాజు, ఉద్యానవన శాఖ అధికారి జావిద్ పాషా , వ్యవసాయ శాఖ అధికారులు పలువురు పాల్గొన్నారు.

## మొక్క జొన్న కొనుగోలులో జాప్యం తగదు

ప్రజాపక్షం / లోకేశ్వరం : మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేయడం ప్రయభుత్వానికి తగదని ముథోల్ నియోజకవర్గ యువనేత బాజీరావు అన్నారు. లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ , కాండ్లి, నగర్ , తాండా గ్రామాలకు చెందిన రైతుఎలు ఎదుర్కొంటున్న మొక్కజొన్న ఒనుగోలు సమస్యసలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా స్థానిక , జిల్లా అధికారులతో మాట్లాడిన ఆయన కొనుగోలు కేంద్రాగోల్ల నెలకొన్న సంచుల కొరత, రవాణా, ఇబ్బందులు మరియు గోదాముల సమస్యలను తక్షణమే పరిష్కరించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.కనీస ఏర్పాట్లు మరియు సరైన వ్యవస్థను సిద్ధం చేసుకోకుండానే కొనుగోలు కేంద్రాలను ఎలా ప్రారంభిం ధ్చలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. క్షేత్ర స్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి అధికారులు త్వరితగతిన స్పందించి మొక్కజొన్న కొనుగోళ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## ఇటుక బట్టీల అక్రమ దందా

ప్రజాపక్షం / సిర్పూర్-టిః మండలంలోని వేంపల్లి నుండి సిర్పూర్, లోనవెల్లి గ్రామాల వరకు కొనసాగుతున్న ఇటుక బట్టీల నిర్వహణపై ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ శాఖ, గ్రామపంచాయతీల నుంచి అనుమతులు ఉండాలి. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న బట్టీలకు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై స్పష్టత లేకపోవడంతో సర్వత్రా చర్చ జరుగుతోంది. బట్టీల్లో పనిచేస్తున్న వలస కార్మికుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, కనీస సౌకర్యాలు లేక వారు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని చోట్ల బాల కార్మికులతో కూడా పనులు చేయిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇళ్ల నిర్మాణాలతో ఇటుకలకు డిమాండ్ పెరగడాన్ని ఆసరాగా చేసుకుని నిబంధనలు ఉల్లంఘిస్తున్నా అధికారులు తనిఖీలు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## మతసామరస్యంతో పండుగలు జరుపుకోవాలి

ఎస్‌పి అఖిల్ మహాజన్

ప్రజాపక్షం/ ఆదిలాబాద్ అర్బన్: మతసామరస్యాన్ని కాపాడుతూ పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ సూచించారు. మంగళవారం ఆయన హిందూ, ముస్లిం సంఘాల ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వివాదాస్పద పోస్టులు చేయవద్దని కోరారు. పశువుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లాలో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే వెంటనే పోలీసుకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి జీవన్ రెడ్డి, సిఐలు పాల్గొన్నారు.



## బాలల హక్కుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి




ప్రజాపక్షం/నర్సాపూర్: రాష్ట్ర ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు, కంచర్ల వందన గౌడ్, మర్రిపల్లి చందన, అపర్ణ, బి.వచన్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని వికాసం వికలాంగుల పునరావాస కేంద్రాన్ని, భవిత కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. వికలాంగుల పునరావాస కేంద్రంలో బాల బాలికల సంరక్షణ కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆమె అడిగి తెలుసుకున్నారు. అంతేగాక ఈ కేంద్రంలో శారీరక వైకల్యం కలిగిన వికలాంగుల చిన్నారిని చూసి చలించి ఆ చిన్నారికి ఆపరేషన్ ద్వారా వైకల్యాన్ని సరి చేసే అవకాశం ఉన్నందున సరి చేసేందుకు కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కేంద్రాలలోని చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అంతేగాక భవిత కేంద్రాలు ఆదర్శవంతంగా పని చేస్తున్నాయని చిన్నారులకు ఆటపాటలతో కూడిన నైపుణ్యాలు నేర్పుతుండడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ ఆరోగ్యం మెరుగైన విద్య ఆరోగ్యం సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. పిల్లలపై దాడులు అరికట్టడానికి కమిషన్ కట్టుబడి ఉందని తెలిపారు. అంతకుషము ం దు మెదక్ జిల్లాకు మొట్టమొదటిసారిగా వచ్చిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి తో పాటు సభ్యులను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ స్వాగతం పలికారు. మహిళా శిశు సంక్షేమ అధికారి హేమ భార్గవి, రామాయంపేట సిడిపిఓ స్వరూప, డిసిపిఓ నాగరాజు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 'టిఎన్‌జిఓ'స్ రాష్ట్ర అధ్యక్షులను కలిసిన నూతన కార్యవర్గం

ప్రజాపక్షం/ నిజామాబాద్ : 'టిఎన్‌జిఓ'స్ కేంద్ర కార్యాలయం హైదరాబాద్‌లో ఎంప్లాయిస్ జెఎసి రాష్ట్ర చైర్మన్, 'టిఎన్‌జిఓ'స్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, టిఎన్‌జిఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్)ను జిల్లా నూతన కమిటీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. 2026– 29 కాల వ్యవధికి గాను 'టిఎన్‌జిఓ'స్ జిల్లా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎ న్నికై మ ఒదటిసారిగా కేంద్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. 'టిఎన్‌జిఓ'స్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన 'టిఎన్‌జిఓ'స్‌జిల్లా అధ్యక్షులు నాశెట్టి కుమార్‌ను జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్‌ను జిల్లా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులందరిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రతినిధులను కలిసిన వారిలో 'టిఎన్‌జిఓ'స్ రాష్ట్ర సహాధ్యక్షులు ముత్యాల సత్యనారాయణగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గం గారాం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, స భ్యులు ముచ్కూరి సతీష్, నాగరాజు, నిరంజన్‌గౌడ్, సంజీవయ్య, జాఫర్ హుస్సేన్, శివకుమార్‌గౌడ్, సూర్యప్రకాష్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, నగేష్, మహేందర్, విశాల్, సునీల్, స్వామి, వినయ్‌రాజ్, రాజు హాజరయ్యారు. 'టిఎన్‌జిఓ'స్‌ల నూతన కమిటీ ప్రదే శ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసా రు. మహేష్ కుమార్‌గౌడ్‌ను అధ్యక్ష, కార్యదర్శు లు శాలువతో సన్మానించి పూలబుకెను అందజేశారు.



## పేదింటి ఆడబిడ్డలకు.. కల్యాణలక్ష్మీ పథకం ఓ వరం

ప్రజాపక్షం/రామాయంపేట: ఆర్థిక ఇబ్బందులతో ఆడపిల్లల పెళ్లిళ్లు చేస్తున్న కుటుంబాలకు కళ్యాణలక్ష్మి పథకం ఓ వరంలాంటిదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని రైతు వేదికలో మండలంలోని 96 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు బారం కాకుడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపేందుకుయ ఇటువంటి సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు, తహశీల్దార్ రజనికుమారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగు నీటి.. సమస్యలు రానీయొద్దు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రజాపక్షం /నిర్మల్ టౌన్ః : ప్రజలకు త్రాగునీటి సమస్యలు త లె త్తకు ండా చూడాలని జిల్లా కలె క్టర్ భవేశ్ మిశ్రా అధికా రులను ఆదే శించారు. మంగ ళ వారు. కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ త్రాగునీటి అంశంపై సంబంధింత శాఖల అధికారులతో సమావేశం నిర్వ హించారు. సంబందిత శాఖల అధికా రులు అంతా గతంలో నీటి సమస్య ఏర్పడిన ప్రాంతాలను గుర్తించి, నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రోజువారి నీటి సరఫరాలో ఆటంకాలు ఎదురైతే సమస్యలు తీర్చేందుకు తగు ప్ర త్యామ్నాయ మార్గాలను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాన్నారు. అలాగే కడెం ప్రాజెక్టు అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్ట్ గేట్ల మమ్మత్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం గ్టేలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే పూర్తి చేయాలని తెలిపారు.

## ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్సీ దండే విఠల్‌కు వినతి

ప్రజాపక్షం / కాగజ్ నగర్ః అఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని అఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి కమిటీ నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ను కోరారు. మంగళవారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నాయకులు కాగజ్ నగర్ పట్టణంలో ఎమ్మెల్సీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ భద్రత కల్పించాలని, తాము దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై తమ విన్నపాలను ఎమ్మెల్సీకి వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందని, పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి పోలోజు సంతోష్ కుమార్, కోశాధికారి సుఖ్ దేవ్, ఉపాధ్యక్షులు అంకుష్, సత్యనారాయణ, ముఖ్య సలహాదారు డోంగ్రే రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు సాగర్, రేగుల నవీన్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



## వలస కూలీల ప్రాణాలకు రక్షణ కరువు

బిహారీ కూలీ మృతి ఘటనతో ఉలిక్కిపడ్డ చెన్నూరు



ప్రజాపక్షం / చెన్నూరుః పొట్టకూటి కోసం సుదూర ప్రాంతాల నుండి వలస వచ్చిన కూలీల ప్రాణాలు చెన్నూరులో గాలిలో దీపాలుగా మారుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి తక్కువ వేతనాలకే లభిస్తున్నారనే సాకుతో ఇతర రాష్ట్రాల నుండి కూలీలను దిగుమతి చేసుకుంటున్న యాజమాన్యాలు, వారి భద్రతను గాలికొదిలేస్తున్నాయి. తాజాగా పట్టణంలోని ఒక ప్రముఖ వ్యాపారస్తుడి భవనంపై పనిచేస్తూ బీహార్ రాష్ట్రానికి చెందిన కూలీ కిందపడి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ ఘటనను గుట్టు చప్పుడు కాకుండా మరుగున పరిచేందుకు ప్రయత్నాలు జరిగాయని, అధికారుల అండదండలతోనే మృతదేహాన్ని తరలించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తక్కువ ఖర్చు తో ఎక్కువ పని చేయించుకోవాలనే వ్యాపార దాహంతో కూలీలను 'చీప్ లేబర్'గా చూస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పని ప్రదేశాల్లో కనీస రక్షణ కవచాలు, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రమాదాల పర్వం కొనసాగుతోంది. ఏడు నెలల క్రితం ఇటుక బట్టీల్లో పనిచేసే వలస కూలీ హత్యకు గురైన ఉదంతం మరవకముందే ఈ ఘటన చోటుచేసుకోవడం వలస కూలీల రక్షణపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు పరిహారం, బీమా ఊసే ఎత్తకుండా యాజమాన్యాలు తప్పించుకుంటున్నా కార్మిక శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే చె న్నూరు వలస కూలీలకు మృత్యుకూపంగా మా రుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

వెంకటరమణ, లేబర్ అసిస్టెంట్ కమిషనర్, మంచిర్యాల

ఇతర ప్రాంతాల నుండి కూలీలను దిగుమతి చేసుకునే వ్యాపారస్తులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. కూలీల భద్రతతో పాటు వారికి బీమా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలదే. చెన్నూరులో వలస కూలీ మృతి చెందిన విషయం మా దృష్టికి రాలేదు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదు.

## అక్రమంగా ఎడ్ల రవాణా.. మూడు వాహనాలు సీజ్

ఎస్ఐ ఉదయ్ కిరణ్

ప్రజాపక్షం / జన్నారంః మండలంలోని ఇంధనపల్లి గ్రామం సమీపంలో గల అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద సోమవారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్నట్లు జన్నారం ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. జన్నారం నుండి నిర్మల్ కు వెళ్తున్న ఒక బొలెరో వాహనం, జైనూర్ నుండి కరీంనగర్ కు వెళ్తున్న మరో రెండు బొలెరో వాహనాలను ఆపి తనిఖీ చేయగా 10 ఎడ్లు లభ్యమయ్యాయి. ఒక్కో వాహనంలో పరిమితికి మించి ఎడ్లను ఇరుకుగా తరలిస్తుండటంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వాహనాలను సీజ్ చేసి బాధ్యులపై జంతు హింస నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువులను కొనుగోలు చేసినప్పుడు వాటికి సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యాన సాగుపై అవగాహన



**ప్రజాపక్షం/కూసుమంచి:** ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం తిరుమలయపాలెంలో ఉద్యాన పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉద్యాన పంటల విస్తీర్ణం ప్రాముఖ్యత, ఆయిల్‌పామ్ సాగు, కూరగాయల సాగు పద్ధతులు, సూక్ష్మ సేద్యం(డ్రిప్ ఇరిగేషన్)వినియోగం వంటి అంశాలపై రైతులకు వివరించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతులతో సాగు చేయడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు అనుసరించడం వల్ల నీటి పొదుపు జరిగి, పంటల నాణ్యత మెరుగుపడుతుందని వివరించారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి వ్యవసాయ జిల్లా ప్రత్యేక అధికారి శివానంద్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం. వి. మధుసూదన్, పాలేరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్, గోద్రెజ్ వైస్ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్త జాముున వాణి, ఉద్యాన అధికారి పి.అపర్ణ, మండల వ్యవసాయ అధికారి ఎన్. సీతారామరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. డ్రిప్ కంపెనీ, ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.

## పకడ్బందీగా జనగణన నిర్వహించాలి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర రూరల్, మున్సిపాలిటీలో జనాభా గణనను పకడ్బందీగా నిర్వహించాలని మధిర తహశీల్దార్ ఆర్.రాంబాబు ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు సూచించారు. స్థానిక గర్ల్స్ హైస్కూల్‌లో జనాభా గణన 2007 సూపర్వైజర్, ఎన్యుమరేటర్లకి గత 12రోజుల నుండి నాలుగు బ్యాచ్‌లకు శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా తహశీల్దార్ రాంబాబు మాట్లాడుతూ ప్రతిఒక్క సూపర్వైజర్, ఎన్యుమరేటర్లు ఖచ్చితత్వం, నిష్పక్షపాతంగా, నిజాయితీతో విధులు నిర్వహించాలని, ఫీల్డ్ వర్క్ సమయంలో గుర్తింపు కార్డు తప్పనిసరిగా ధరించి మర్యాదపూర్వకంగా వ్యవహరించి పారదర్శంగా జనాభా గణనను నిర్వహించాలని తెలిపారు. మొత్తం 12రోజుల శిక్షణలో 140మంది పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, శిక్షకుల అందరికీ జనాభా గణన 2027 కిట్స్, ఆర్డర్ కాపీలు, ఐడెంటి కార్డులను అందచేశారు.

## 'మీజిల్స్- రుబెల్లా' టీకా కార్యక్రమం మొదటి విడత సక్సెస్

**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం:** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో నిర్వహించిన మీజిల్స్ రుబెల్లా క్యాచ్ అప్ టీకా కార్యక్రమం మొదటి విడత మంగళవారం విజయవంతమైంది. ఏప్రిల్ 27 నుండి మే 4, 2026వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలో మొత్తం 469 టీకా సెషన్లు నిర్వహించబడినవి. ఇంటింటి సర్వే ద్వారా గుర్తించిన లబ్దిదారులకు సమర్ధవంతంగా టీకాలు అందించబడినవి. ప్రధాన ఫలితాలు గర్భిణీలకు టిడి మొదటి డోసు 154, గర్భిణీలకు టిడి రెండవ డోసు 132, పిల్లల టీకాలు( టీకా రకం ఆధారంగా) బిసిజి 24, ఒపివి 1163, ఒపివి2112, ఒపివి3139, ఎం.ఆర్1252, ఎంఆర్2268, డిపిటి 5సంవత్సరాలు46, టిడి 10 సంవత్సరాలు4, టిడి 16 సంవత్సరాలు4 మొత్తం 1138 మంది పిల్లలకు టీకాలు వేయబడినవి. జిల్లాలో పిహెచ్‌సిలు గంగారం, చింతకాని, మంచుకొండ, పట్టణ ఆరోగ్య కేంద్రం, శ్రీనివాసనగర్, వేంసూర్ పిహెచ్‌సి ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో పిల్లలకు టీకాలు అందించబడినవి. ఈ కార్యక్రమం ద్వారా టీకాలు మిస్ అయిన చిన్నారులను గుర్తించి వారికి రక్షణ కల్పించడం విజయవంతంగా సాధించబడినది. ఆశా, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం సమర్ధవంతంగా అమలైంది. రెండవ విడత మీజిల్స్‌రుబెల్లా క్యాచ్ అప్ టీకా కార్యక్రమం యథావిధిగా జులై 20 నుండి 27 వరకు నిర్వహించబడును. తల్లిదండ్రులు తమ పిల్లలు టీకాలు మిస్ అయి ఉంటే తప్పనిసరిగా సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి టీకాలు వేయించాలి. ఈ టీకాలు పూర్తిగా ఉచితం మరియు సురక్షితం. ప్రతి చిన్నారి సంపూర్ణ రక్షణ ప్రజలందరూ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కోరారు.

## ధాన్యం కొనుగోళ్లపై వ్యవసాయాధికారులతో సమీక్ష



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మధిర మార్కెట్ పరిధిలోని మొక్కజొన్న, రబీ ధాన్యం కొనుగోళ్ల వాటి రవాణా,గోదాముల నిల్వల సామర్ధ్యంపై వ్యవసాయ అధికారులతో మధిర ఎఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మొక్కజొన్నలు ఎర్రుపాలెం మార్కెట్‌యార్డ్‌లో గోదాముల్లో దిగుమతి చేసేందుకు గ్రామాల వారీగా లిస్టు తయారు చేసి సొసైటీల సిఇఓలతో కోఆర్డినేషన్ చేసుకుని ఎటువంటి అవకతవకలు, అపోహలకు తావులేకుండా సీరియల్ ప్రకారం మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి ట్రాక్టర్ల ద్వారా రవాణా చేయించి గోడౌన్‌లో దిగుమతులు చేసే విధంగా తగిన చర్యలను తీసుకోవాలని అధికారులకు సూచించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా, మండలవ్యవసాయ శాఖ, ఎఓ, ఎఇఓలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవులూరి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైరా సొసైటీ అధ్యక్షుడిగా బొర్రా రాజశేఖర్ బాధ్యతలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షునిగా మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బొర్రా రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. కొన్ని నెలల క్రితం సహకార సంఘాల పదవీ కాలం పూర్తయిన తర్వాత ప్రభుత్వం కొన్ని రోజుల వరకు మరలా పొడిగించింది. తర్వాత పొడిగించిన పదవీకాలం అయిపోవడంతో బాధ్యతలను అధికారులకు అప్పగించారు. మరలా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల అధ్యక్షులు ఎన్నికలు జరిగే వరకు బాధ్యతలు చేపట్టాలనే ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో బొర్రా రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సొసైటీ అధికారులతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఒక్క అరెస్టుతో సరిపోతుందా...?

ఫోర్జరీ దందాలో మరికొందరు రియల్ వ్యాపారులు
కొనుగోలుదారులను ముంచి కోట్లకు పడగలెత్తిన వైనం
ప్రస్తుతం అధికార పార్టీ ముసుగులో చలామణి
తీవ్ర చర్చనీయాంశంగా మారిన అరెస్ట్

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మంరూరల్ మండలాన్ని ఓ కుదుపు కుదిపేసిన ఫోర్జరీ దందా మరోసారి తెరపైకి వచ్చింది. ఈ కేసులో తాజాగా ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంతో, ఈ వ్యవహారం మళ్లీ చర్చనీయాంశమైంది. చిక్కింది ఒక్క చేప...ఇంకా చిక్కాల్సిన చేపలు ఎన్నో ఉన్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ దందాలో మరి కొంతమంది రియల్ వ్యాపారులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సదరు నిందితులను కూడా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఫోర్జరీ దందాలో కొందరు రియల్ వ్యాపారులు కొనుగోలుదారులను మోసం చేసి కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వ్యవహారంలో ఉన్న కొందరు ప్రస్తుతం అధికార పార్టీ ముసుగు ధరించి తిరుగుతుండటం విశేషం. దీంతో వారిపై చర్యలు తీసుకుంటారా? లేదా? అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులందరినీ చట్టపరంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. మరోమారు ఇటువంటి అక్రమ వ్యవహారాలకు పాల్పడకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఘంటాపదంగా పేర్కొంటున్నారు. ఏదులాపురం,పెద్దతండా, వెంకటగిరి, గుర్రాలపాడు, గుదిమళ్ల, పోలేపల్లి గ్రామంలో కొంత భాగాన్ని 2018లో ఖమ్మం కార్పొరేషన్‌లో విలీనం చేశారు. అయితే ఈ విలీనాన్ని వ్యతిరేకిస్తూ ఆయా గ్రామస్థులు కోర్టును ఆశ్రయించగా కోర్టు స్టే ఇవ్వడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. పంచాయతీ కాదు..కార్పొరేషన్ కాదు అన్నట్లుగా మధ్యలో నిలిచిపోయిన ఈ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం అదుపు తప్పింది. ఈ పరిస్థితిని అసరాగా తీసుకున్న కొందరు రియల్ వ్యాపారులు అక్రమాలకు తెరతీశారు. పాత పంచాయతీ తేదీలతో నకిలీ లేఅవుట్లు, కన్వర్షన్ పత్రాలు, హౌస్ పర్మిషన్లు సృష్టించినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. వీటికి అధికారుల సంతకాలు అవసరం ఉండటంతో, కలెక్టర్ నుండి తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నకిలీ పత్రాలతో వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయిస్తూ కోట్ల రూపాయలు దోచుకున్నారని సమాచారం. ఇటీవల ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమస్యలు ఎదురవుతుండటంతో ఈ అక్రమ వ్యవహారం ఒక్కొక్కటిగా బయటపడుతుంది. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### అధికారం ముసుగులో...

అక్రమ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించిన కొందరు వ్యక్తులు ఇటీవల అధికార ముసుగులో తిరుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అక్రమాలకు అండగా ఉన్న వారు ఇప్పుడు అధికారపు కవచంతో బయటపడేందుకు ప్రయత్నిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే వారు ఫోర్జరీ దందాతో పాటు డిటిసిపి లేఅవుట్ మాత్రమే వేయాలని ఇచ్చిన నిబంధనలు తుంగలో తొక్కినట్లు తెలిసింది. ఇలా ప్రస్తుతం ఆ అక్రమ వెంచర్లను సక్రమం చేసుకునే పనిలో ఉన్నట్లు సమాచారం. ఈ విధంగా కూడా అక్రమ వ్యవహారాన్ని కొనసాగించడం ఆందోళన కలిగిస్తుంది. తాజాగా అరెస్ట్ అయిన వ్యక్తి ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకుడని స్థానికంగా ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే అతని అరెస్టు అయి ఉంటాడనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా సదరు రియల్ వ్యాపారులు చేసిన అక్రమ భాగోతాలు ఓ అజ్ఞాత పత్రంలో పేర్లతో సహా వెలుగులో వచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఈ ఫోర్జరీ భాగోతంలో మరికొందరు రియల్ నిర్వాహకులు కూడా పాలు పంచుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. వారిపై కూడా సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సాంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల సాగు

ఎమ్మెల్యే కూనంనేని



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రైతులు కేవలం సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా వాణిజ్య పంటలైన ఆయిల్ పామ్ వంటి వాటిపై మొగ్గు చూపి సాగును విస్తరించుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లాలోని చుంచుపల్లి మండలంలోని భువన గార్డెన్స్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండో రోజు ఉద్యాన పంటల సాగుపై నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ రైతులకు పంటల విభిన్నీకరణ అత్యంత ఆవశ్యకమని, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని సూచించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేష్ ఆటోమెషిన్, సెరికల్చర్, ఆయిల్ పామ్, స్టాళ్లను ఆయన పరిశీలించి ఆధునిక పద్ధతులపై ఆరా తీశారు. నీటి సంరక్షణ పద్ధతులు పాటించడం వల్ల సాగుఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయని, వాతావరణ మార్పులను తట్టుకునే పంటలపై అవగాహన కలిగి ఉండాలని రైతులకు హితవు పలికారు. నిపుణులు వివరించిన సాగు మెళుకువలను పాటించి రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఆయిల్ పామ్ వీస్తీర్ణం పెంపుదల వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు క్షేత్రస్థాయిలో వివరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జె.కిషోర్, డి.దేవిప్రసాద్, హెచ్ఇఒ వసంత, టిఎసిఎస్ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు ఏఓలు. ఏఇఓలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థినికి సన్మానం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డుకు చెందిన ఏఐవైఎఫ్ జనరల్ సెక్రటరీ బుద్ధి రాధాకృష్ణ,రాజేశ్వరి దంపతుల పెద్ద కుమార్తె బుద్ధి హాసిని పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరచి 574మార్కులు సాధించింది. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో హాసినిని మంగళవారం ఇంటి వద్ద సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు, 29వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ వెంపటి ఉమా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, గణపరపు వీరన్న, వెంపటి వెంకన్న, ముదిరాజ్ సంఘం సభ్యులు వెంకటరమణ, సహదేవ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాత పాలక మండలికే అధికారాలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం వ్యవసాయ సహకార సంఘాలు బాధ్యతలు చేపట్టాయి. గానుగపాడు సహకార సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాత పాలక మండలికి బాధ్యతలు అప్పగించారు. పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జీ ఎస్‌కె ఇజాజ్ అధ్యక్షతన చైర్మన్‌గా చెవుల చందర్‌రావు, వైస్ చైర్మన్ భూపతి ధనలక్ష్మీ, డైరెక్టర్లు రామిశెట్టి సరళ, ఉన్నం నాగరాజు, పసుపులేటి వెంకటేశ్వర్లు, గుగులోత్ రాందాస్, రాజబోయిన నాగేశ్వరరావు, జయరాజులతో బాధ్యతలు చేపట్టారు. వీరందరూ ఇకపై పాలక మండలి బాధ్యతలు నిర్వహిస్తారని ఇజాజ్ అన్నారు. నూతన పాలక మండలికి రైతులు, సొసైటీ సిబ్బంది, నాయకులు అభినందనలు తెలియజేశారు.

## కొనసాగుతున్న మున్సిపాలిటీ కార్మికుల నిరవధిక సమ్మె




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణ ముందు గత నాలుగు రోజులుగా పెండింగ్ వేతనాలు కోసం నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎఐటియుసి కౌన్సిల్ సభ్యుడు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా వేతనాలు అందక కార్మికులు అష్ట కష్టాలు పడుతున్నారని, వారికి వేతనాలు అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. అనంతరం బిఆర్ఎస్ కౌన్సిలర్లు లక్కిలేని రఘు, పెదకంటి రామకృష్ణలు మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా కల్లూరు మున్సిపాలిటీ కార్మికులు వేతనాల కోసం నిరవధిక సమ్మె చేయడం దురదృష్టకరమని అన్నారు. వారు కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మికులతో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, మున్సిపాలిటీ సంఘం నాయకులు ఊడల కృష్ణమూర్తి కార్యదర్శి వజీర్‌మియా, ఉపాధ్యక్షులు చింతపల్లి శ్రీను, కంభంపాటి, కోశాధికారి ప్రకాష్, గొల్లమందల యశోద, అంజలి, సహాయ కార్యదర్శులు కట్టా నరసింహారావు, బాబు గౌడ్, జగతి, మరియమ్మ, లక్ష్మి , జయమ్మ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

ఫీల్డ్ స్థాయిలో అప్రమత్తతతో పని చేయాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్– సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని ఫీల్డ్ స్థాయిలో సమన్వయం చేసుకుంటూ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్‌లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలన్నారు. ఎంపిడివోలు, ఎంపివోలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్‌లు నిర్వహించాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు కేవలం ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడివోలు, ఎంపివోలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉండడంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండలాల వారీగా తాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్ మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని తదుపరి స్థానిక వనరులను వినియోగించాలన్నారు. అవసరమైతే బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని దశల వారీ చర్యలు సూచించారు. ఎత్తయిన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలన్నారు. తాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని వాటిని సమర్థవంతంగా వినియోగించాలన్నారు. వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటాయని గ్రామాలు, మున్సిపాలిటీలలో చిన్న చిన్న నీటి గుంటలు ఏర్పాటు చేసి వాటికి నీరు అందేలా చూడాలన్నారు. హిట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్‌హెచ్‌వోలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్ స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్లు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రామారావు, డిపివో రాంబాబు, సిపివో, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఏపిడిలు, ఎంపిడివోలు, ఎంపివోలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సెప్టిక్ షాక్‌తో కిడ్నీ సమస్య.. ప్రాణపాయం నుంచి బయటపడిన రోగి




**ప్రజాపక్షం/ ఖమ్మం :** సెప్టిక్ షాక్‌తో మల్టీ ఆర్గన్ డిస్ ఫంక్షన్ ఆక్యుట్ కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన 51ఏళ్ల మహిళకు హైదరాబాద్ మలక్‌పేటలోని యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అత్యాధునిక చికిత్స అందించినట్లు వైద్యులు చెతన్ వీరమనేని తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ అక్వైర్డ్ న్యూమోనియా (సిఏపి) కారణంగా పరిస్థితి విషమించి శ్వాస ఇబ్బంది, కాళ్ల వాపు, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో ఆసుపత్రిలో చేరిన మహిళకు నెఫ్రాలజీ, పల్మనాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయంతో రోగికి అధునాతన డయాలసిస్ విధానాలైన సిఆర్ఆర్‌టి (ఆక్సిరిస్ ఫిల్టర్), స్లెడ్ సెషన్లు నిర్వహించి శరీరంలో చేరిన విషతుల్యాలను తొలగించి న్యూమోనియా, ఫ్లూరల్ ఎఫ్యూషన్‌కు ప్రత్యేక యాంటీబయోటిక్స్, శ్వాస సహాయక చికిత్స అందించగా హృదయ పనితీరును స్థిరపరచడానికి అవసరమైన చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. సమయానికి చేపట్టిన చికిత్స మల్టీ డిసిప్లినరీ వైద్య బృందం సమన్వయం, అత్యాధునీక చికిత్సతో రోగి ప్రాణపాయం నుంచి బయటపడినట్లు వివరించారు. యశోద ఆసుపత్రిలో ఉన్న అత్యాధునీక ఐసియు, సదుపాయాలు, హై ఎండ్ డయాలసిస్ యంత్రాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఇలాంటి క్లిష్టమైన కేసులను విజయవంతంగా చేయగలుగుతున్నామని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. సురక్షితమైన వైద్యం అందించడంలో తమ ఆసుపత్రి ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు.

## లాభదాయక పంటలు సాగు చేయాలి



జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సాంప్రదాయ పంటలు కాకుండా రైతులు లాభదాయకమైన పంటలు సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం రఘునాథపాలెం రైతు వేదిక నందు ఖమ్మం నియోజక వర్గ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యానవన పం టల సాగు ఆయిల్ పామ్ సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి పుల్ల య్య మాట్లాడుతూ సాంప్రదాయ పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటలు, అధిక ఆదాయం లభించే పంటలు సాగు చేపట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా నికర ఆదాయం లభిస్తుందన్నారు. ఒక్కసారి నాటితే ప్రకృతి వైపరీత్యాల భయం లేకుండా 30 ఏళ్ల పాటు నికరమైన దిగుబడి ఆదాయం లభిస్తుందన్నారు. రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిర్చి వంటి అధిక పెట్టుబడి పంటలు కాకుండా అపరాలు, నూనె గింజలు వంటి పంటలు సాగు చేయాలన్నారు. ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో బుగ్గవాగు ద్వారా మండలంలో సాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయన్నారు. నీటి సౌకర్యం వల్ల రఘునాథపాలెం మండలం మరో కోనసీమగా మారాలని రైతులంతా ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఎకరానికి రూ. 50వేలు సాయం అందిస్తుందన్నారు. పామాయిల్‌లో అంతర పంటల సాగు కూడా చేపట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ ఉద్యానవన అధికారి జి. నగేష్, గోద్రెజ్ కంపెనీ జిల్లా మేనేజర్ ఎ. రామకృష్ణ, వ్యవసాయ అధికారులు ఉమామహేశ్వరరెడ్డి, ఎస్‌వికె నారాయణ, డిఎంకె శ్రీనివాస్, సొసైటీ మాజీ చైర్మన్ తాతా రఘురాం, ఏఈవోలు శివ, శ్రీకాంత్, వేదవ్యాస్, శిరణ్మయి, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

## నేడు మైనార్టీ గురుకులంలో లక్కీ డ్రా

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో 2026– 2027 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న నాన్ మైనారిటీ (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, ఇతర) విద్యార్థులకు నేడు ఉదయం 10 గంటలకు లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె. వెంకటరామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారుల సమక్షంలో పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమయానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరై ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గురుకుల విద్యా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## పిఎసిఎస్ పాలకవర్గం పునర్నియామకం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండలంలో పిఎసిఎస్(ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం)చైర్మన్‌గా బిక్కసాని శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు పాలకవర్గ సభ్యులు కూడా తమ పదవుల్లోకి తిరిగి వచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో బాధ్యతలు నిర్వహించిన పాత పాలకవర్గాలకు మళ్లీ బాధ్యతలు చేపట్టే అవకాశాన్ని కల్పిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పాత పాలక వర్గాలు తిరిగి బాధ్యతలు స్వీకరించాలని సూచించింది. ఈ నేపథ్యం లో బూర్గంపాడు మండలంలోని పిఎసిఎస్‌లో బిక్కసాని శ్రీనివాసరావు చైర్మన్‌గా, ఇతర సభ్యులు తమ తమ పదవుల్లో బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ హైకోర్టు తీర్పుతో తమకు మరోసారి బాధ్యతలు నిర్వహించే అవకాశం రావడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం సూచనల మేరకు పిఎసిఎస్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, పారదర్శకంగా వ్యవహరిస్తూ సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. మండలంలోని రైతుల సంక్షేమం కోసం అందరితో కలిసి పని చేస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్‌అధికారులు, పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

